గుడ్లవల్లేరు మండలం అంగలూరులో
శ్రీషిరిడీసాయి సేవాసంఘంఆధ్వర్యంలో సర్వాంగ
సుందరంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా నిర్మించిన
శ్రీషిరిడీసాయిబాబా మందిర ప్రాంగణంలో
శ్రీమహాగణాధిపతి శ్రీ షిరిడీసాయి, శ్రీ దత్తాత్రేయ స్వామి వార్ల
నూతన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం ది.28-01-2007
ఆదివారం ఉదయం 9.41గంటలకు విశాఖపట్నం
శ్రీ షిరిడీసాయి గురుపాదుకా పీఠాధిపతులు
**దత్తావధూత శ్రీశ్రీశ్రీస్వామి శివానంద మహరాజ్**
దివ్య నేతృత్వంలో వారి ఆశీస్సులతో జరుగును. కావున సమస్త
భక్తులు కార్యక్రమంలో పాల్గొని శ్రీస్వామివార్ల తీర్థప్రసాదాలు
స్వీకరించి తరించవలసిందిగా కోరుచున్నాము.

# శ్రీ షిరిడీసాయి సేవాసంఘం,
## అంగలూరు
## గుడ్లవల్లేరు మండలం, కృష్ణాజిల్లా

**భక్తులకు అన్నసమారాధన ఉదయం 10.30గంటల నుండి**

Editor & Publisher : Duggirala Prabhakar, Cell: 9440715552, IIIrd Floor, ...


# శ్రీషిర్డిసాయి గురుపాదుకా పీఠం, విశాఖపట్నం

[ సేకరణ : వసుప్రియ ]

దత్తావధూత శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద మహరాజ్‌గారు, దత్తపదార్ క్షేత్రంలో తన జీవితాన్ని అంకితం చేసి, ఎన్నో ప్రాంతాలలో గురుచరిత్ర సప్తాహాలు చేసి, సర్వస్వం తన యోగార్థమై, శ్రీదత్తుని ఆజ్ఞానుసారం 'శ్రీషిర్డి సాయి గురుపాదుకాపీఠం' నిర్మించడమైనది. ఎన్నో పారాయణలు, సత్సంగాల ఫలితమే ఈ పీఠమని స్వామి చెబుతుంటారు. ఈ పీఠములో అన్ని మతాలకు చెందిన మహనీయుల విగ్రహాలు(సుమారు 300 విగ్రహాలు) ప్రతిష్ఠించి యున్నారు. దత్తమందిరం, గురుద్వార్, చర్చి, మసీదు, ఒకే ప్రాంగణంలో ఉండి, అందరి మహనీయుల ద్వారా అందే గురుతత్త్వం ఒక్కటేనని, అదియే దత్త తత్త్వమని నిరూపించబడుతూ ఉంటుంది. శ్రీషిర్డి సాయి మందిరం నందు ప్రతిరోజూ నాలుగు హారతులు ఇవ్వబడుతుంటాయి. ప్రతి ఆదివారం నందు; పండుగల సందర్భంలోను స్వామి వారిచే సత్సంగము, భజనలు నిర్వహించబడును. కులం, జాతి అనుభావన లేకుండా పూర్తిగా దత్తునికి సర్వస్వశరణాగతి చెంది, సేవాభావంతో శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద మహరాజ్ గారు తన్ను ఆశ్రయించిన వారికి దత్తమార్గాన్ని మార్గాన్ని బోధించి, జ్ఞానమందించుటే లక్ష్యంగా, విశ్వకళ్యాణానికి తోడ్పాటు పడుతున్నారు.

శ్రీదత్తుని ఆజ్ఞానుసారము గాణ్గాపురమునందు భీమ అమరజ సంగమ సమీపమునందు శ్రీ గురుడు నివసించిన 'సాంద్ మిదంబర్' స్థానమునందు ఒక పీఠం నిర్మించున్నారు. ఇది దత్తభక్తులకు సాధనా కేంద్రంగా నిర్మింపబడుతోంది. కొంత కాలములో దత్తునకు ప్రీతికర కార్యములు ఏర్పరుచుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ

సంస్కృత 'గురుచరిత్ర' యందున్నది. ఎందరో మహనీయులు ఇక్కడ ధ్యానాదులు చేసుకునేవారని ప్రతీతి. ఈ స్థలమును దర్శించిన మహనీయులలో శ్రీ వాసుదేవానంద స్వామి (టెంబేస్వామి), సంత్‌నిత్యేశ్వర్ గులాబ్‌బాబా వారు, శ్రీ శంకరగిరి మహరాజ్‌గారు ఉన్నారు. గులాబ్ బాబావారు భక్త బృందములతో యిక్కడ విడిది చేసేవారట. ఇక్కడ ఒక నిర్మాణం చేయాలనే ఆయన సంకల్పమే ప్రస్తుతం శ్రీస్వామి శివానంద మహరాజ్ గారి ద్వారా చేయబడుచున్నది.



# శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద మహరాజ్ బోధ

[ సేకరణ : వసుప్రియ ]

1. సద్గురువు యొక్క కృపా దృష్టి చేతనే మానవుడు సద్గతిని పొందుతాడు.

2. భగవంతుని అనుగ్రహం సులభంగా దొరుకుతుందేమో గాని, సద్గురుని యొక్క దర్శనము, స్పర్శనము, సంభాషణము దొరుకుట చాలా కష్టం.

3. శిష్యుని యొక్క త్రివిధ తాపాలను హరించువాడే నిజమైన సద్గురువు.

4. జ్ఞానుల యొక్క దర్శనం చేతనే మానవులు పవిత్ర మవుతున్నారు.

5. సద్గురుని యొక్క పాదపద్మములయందే సకల తీర్థములు ఉన్నాయి. కనుక వారి పాద స్పర్శనముచేతనే మనుజులు వారి పాపాలను పోగొట్టుకుని, పునీతులవుతున్నారు.

6. భక్తునికి, భగవంతునికి అనుసంధానకర్తగా సద్గురువు ఉంటాడు. ధర్మాన్ని తాను ఆచరిస్తూ, తన్ను ఆశ్రయించిన వాళ్ళచేత ఆచరింపచేస్తూ, ముక్తిపదానికి చేర్చువాడే నిజమైన సద్గురువు.

7. మానవుని జీవిత లక్ష్యం-ధర్మమార్గంలో జీవిస్తూ, ఎందుకోసం పుట్టామో తెలిసికొని, మరలా పుట్టకుండా ఉండుటకు చేసే ప్రయత్నమే సాధన. ధర్మమార్గంలో జీవించాలంటే, ధర్మం బహుసూక్ష్మం కనుక, ధర్మాధర్మాలు తెలియచేసే ఒక మార్గదర్శి యొక్క మార్గదర్శకత్వము ఎంతైనా అవసరం. సరియైన సద్గురువుని యొక్క అవసరం సాధకునికి ఎంతైనా అవసరం.

8. సరియైన సద్గురుని వెంటను చేరి, తను, మన, ధన, ప్రాణాలు అర్పించి, సేవాభావంతో వినయత శిష్యుడిలా వెంట ఉండి, ఆజ్ఞను ప్రకారం, స్థైర్య శుశ్రూషలు చేస్తూ గురుసేవ

9. మానవునికి సద్గురుని అనుగ్రహం దొరకడం చాలా కష్టం. సద్గురుని అనుగ్రహం లభించిన వారికి ఇంక కావలసినదంటూ ఏమీ ఉండదు.

10. అచంచల భక్తితో జీవించుటకు, భక్తిని దృఢపరుచుకొనుటకు, మన పూర్వులైన తరములోని మహనీయుల నామ సంకీర్తన చేస్తూ, వారి మహిమలను సదా గానం చేస్తూ, జీవించుటయే సాధనం. ఇదే సాయిబాబా అందించిన మార్గం.

11. దేవుడున్నాడో లేడో అనే భ్రమలను తొలగింపచేస్తూ భగవత్ శక్తిని వారి జీవితం ద్వారా నిరూపించినటువంటి వారే మహనీయులు. కనుక భక్తి దృఢపడడానికి మహనీయుల జీవిత చరిత్రలు, లీలలు పారాయణ చేయడం కన్నా, ఉత్తమమైన సాధన లేదు.

12. మనమీనాడు అనుభవించే కష్టాలు, రోగాలు, మొదలైన బాధలు, మనం పూర్వం చేసుకున్న కర్మఫలితమే. ప్రశాంత చిత్తంతో కర్మలు అనుభవించి సహించుకోవాలి. నిష్కామంగా సత్కర్మలు ఆచరిస్తూ జీవించాలి.

13. అన్ని రకముల మదం, అహంకారం తొలగితేగాని 'సద్గురువు' లభ్యంకాదు.

14. ధర్మాన్ని ఆచరిస్తూ తన్ను ఆశ్రయించిన వాళ్ళచేత ఆచరింపచేస్తూ ముక్తి పదానికి చేర్చువాడే నిజమైన సద్గురువు.

శ్రీషిర్డిసాయిబాబావారిలా, నిరాడంబరంగా జీవిస్తూ, దత్తునికి సర్వస్వశరణాగతి చెంది, సాధకులకు మార్గదర్శిగా, తన జీవితాన్ని ఆదర్శంగా నిరూపించిన శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద మహరాజ్ గారి దర్శనం-అరిషడ్వర్గాది విచ్ఛేదనకరం స్పర్శనం-సనమ భక్తి మార్గ ప్రబోధకం

# శ్రీ షిరిడీసాయి సేవాసంఘం, ఉంగటూరు





## శ్రీ మహాగణాధిపతి, శ్రీ షిరిడీసాయి, శ్రీ దత్తాత్రేయ స్వామివార్ల నూతన విగ్రహప్రతిష్ఠ ఆహ్వానము



శ్రీ షిరిడీ సాయిబాబా




శ్రీ స్వామి శివానంద మహారాజ్

# అంగలూరులో రూపుదిద్దుకున్న శ్రీ షిరిడిసాయిబాబా మందిరం

## నూతన విగ్రహ ప్రతిష్ఠలు నేడే





శ్రీసాయిబాబా మందిర ముఖద్వారం



హోమాలు నిర్వహిస్తున్న వేదపండితులు

# శ్రీషిర్డిసాయి గురుపాదుకా పీఠం, విశాఖపట్నం

# శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద మహరాజ్ బోధ



శ్రీ స్వామి శివానంద మహారాజ్

# మంచి-చెడు : చంద్రభాను సత్పతి

# అంగలూరులో రూపుదిద్దుకున్న శ్రీ షిరిడిసాయిబాబా మందిరం

## నూతన విగ్రహ ప్రతిష్ఠలు నేడే

([illegible])

గన్నవర్లేరు మండలం అంగలూరు గ్రామం విద్యలకు,కళలకు, పసిరిపంటలకు కాణాచి, ఆధ్యాత్మికతకు ఆలవాలమై ఆలయాలు మెండుగా గల ఈ గ్రామంలో శ్రీ షిరిడిసాయిబాబా మందిరం నూతనంగా రూపుదిద్దుకుంటుంది. సుమారు రూ.30లక్షల వ్యయంతో ఆలయాన్ని సర్వాంగసుందరంగా నిర్మించి, దక్షిణ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. శ్రీషిరిడి సాయిసేవా సంఘం ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించింది. దుగ్గిరాల రాజేశ్వరమ్మ 12సెంట్ల స్థలాన్ని శ్రీషిరిడిసాయిబాబా మందిర నిర్మాణానికి ఉచితంగా ఇచ్చారు. యలమంచి వెంకట నాగమోహన్- లక్ష్మీకుమారి, యలమంచి వెంకట కృష్ణమోహన్-విజయలక్ష్మి, దుగ్గిరాల వెంకటేశ్వరరావు- భాస్కరవిజయలక్ష్మి, దుగ్గిరాల ఆంజనేయప్రసాద్-నాగవల్లి, దుగ్గిరాల మాధవనేన్-లక్ష్మీనారిక దంపతుల ఆధ్వర్యంలో గ్రామస్థులు, ఇతర ప్రాంతాలు, విదేశాలలో ఉన్నవారి సౌజన్యసహకారాలతో ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేశారు. 2006 ఫిబ్రవరి 16న ధర్మపురి క్షేత్ర పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి శంకుస్థాపన గావించగా, ఏడాదిలోపుగా మందిర నిర్మాణాన్ని పూర్తి చేయడం విశేషం. 24వ తేదీనుండి విశాఖపట్నం శ్రీ షిరిడిసాయి గురుపాదుకాపీఠాధిపతులు, దత్తపరమూర్తి శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద మహారాజ్‌వారి దివ్యనేతృత్వం, శుభాశీస్సులతో అంగలూరు గ్రామస్థుల సౌజన్యసహకారాలతో పండరిన దీక్షతో శ్రీమహాగణాధిపతి, శ్రీషిరిడీసాయి, శ్రీదత్తాత్రేయ స్వామివార్ల నూతన విగ్రహప్రతిష్ఠలు 28వ తేదీ ఆదివారం ఉదయం వైభవంగా జరుగనున్నాయి. త్రైభాగము విద్వాన్ బ్రహ్మశ్రీ చారుంపూడి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో వందమంది ఋత్విక్కులు విశేష పూజలు జరుపనున్నారు. 24న గుడివాడ భగవన్నామ ధర్మప్రచారసమితి వారు పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిపిన శ్రీషిరిడిసాయి సంకీర్తన విశేషంగా ఆకట్టుకుంది. 25న సాంబమూర్తి భాగవతార్(అనంతపురం జిల్లా) కరిరిశ్రీ షిరిడిసాయినాధుని హరికథ భక్తులను పరవశింపచేసింది. 26న శ్రీసాయిబాబా ఓ అండ్ పార్టీ నెల్లూరు వారి శ్రీషిరిడి సాయి భక్తిగీతాలాపన ఓలలాడించింది. 27 సాయంత్రం శ్రీశ్రీశ్రీ స్వామి శివానంద మహారాజ్‌వారి శ్రీషిరిడిసాయి సత్సంగము తన్మయులను గావించింది.





శ్రీసాయిబాబా మందిర ముఖద్వారం



హోమాలు నిర్వహిస్తున్న వేదపండితులు

28వ తేదీ ఉదయం9-41 గంటలకు శ్రీమహాగణాధిపతి, శ్రీషిరిడిసాయి, శ్రీదత్తాత్రేయస్వామి వార్ల నూతన విగ్రహప్రతిష్ఠ జరుపనున్నారు. అనంతరం అన్నసమారాధన జరుపుతారు.

శ్రీ షిరిడిసాయి సేవాసంఘము [illegible] హించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 28వ తేదీ నుండి 49రోజులపాటు ఓం సాయిశ్రీసాయి జయజయ సాయి నామ సప్తాహాన్ని జరుపడంతోపాటు, 405 రోజుల మండలపూజ నిర్వహించనున్నట్లు [illegible]

